కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : ఒంటెద్దు నర్సింహారెడ్డి

బీమా చెక్కు అందిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి

గరిడేపల్లి , సెప్టెంబర్ 27 : కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని పార్టీ రాష్ట్ర నాయకుడు, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని మంగాపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పేరబోయిన నాగరాజు బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ తరుపున మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును మృతుడి భార్య పేరబోయిన మమతకు శుక్రవారం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కీత జ్యోతి రామారావు, మాజీ ఎంపీటీసీలు శోభన్‌బాబు, ఇస్తాక్, మాశెట్టి శ్రీహరి, ఆనంద్‌బాబు, నాగేశ్వర్‌రావు, పిడమర్తి అంజి, పేరబోయిన మల్లీశ్వరి, నాగరాజు ఉన్నారు.

క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది

- **మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్**

పెంచికల్‌దిన్నలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 27 : క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో శుక్రవారం ప్రారంభమైన డివిజన్ స్థాయి బాల, బాలికల అండర్ -14, 17 కబడ్డీ క్రీడా పోటీలను నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు ఎంఈఓలు సత్యనారాయణ రెడ్డి, ఛత్రూనాయక్, కాటయ్యలతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, హెచ్ఎం ఎల్. శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరమాచనేని కృష్ణయ్య, విజయలక్ష్మి, హెచ్ఎం బట్టు మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

నేరేడుచర్ల, సెప్టెంబర్ 27 : తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నేరేడుచర్లలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరాల యాదగిరి, కోట వీరస్వామి, ఆకారపు ఉపేందర్, వెంకటేశ్, కృష్ణ, శ్రీను, మహిళా విభాగం నాయకురాలు సంతోషమ్మ, నాగలక్ష్మి, వెంకటమ్మ, సువర్ణ, క్రాంతి, సరిత, దయానంద్ తదితరులున్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ

ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గం

చింతలపాలెం, సెప్టెంబర్ 27 : టీఎస్‌యూటీఎఫ్ నూతన మండల కార్యవర్గాన్ని డివిజన్ ఆఫీస్ కోదాడలో జరిగిన సంఘం సమావేశంలో గురువారం ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడిగా సైదులు, ప్రధాన కార్యదర్శిగా నక్కా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అలీ, మహిళా ఉపాధ్యాక్షురాలిగా విజయలక్ష్మి, కోశాధికారిగా హర్షవర్ధన్ రాజు, కన్వీనర్‌గా బ్రహ్మయ్య, ఎంపీపీఎస్ శోభనాద్రిగూడెం, ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సీనియర్ టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీల్లో జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభ

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 27 : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఉజ్వల ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ పెరుమాళ్ల ళ్ళ యాదయ్య శుక్రవారం తెలిపారు. డీఐఈఓ భాను నాయక్, అధ్యాపకులు ప్రసాద్, శ్రీనివాస్, శ్రీను అభినందించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

గరిడేపల్లి, సెప్టెంబర్ 27 : మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన పెండెం మహేశ్ వారం రోజుల క్రితం సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఐఎంఈఐ నంబర్‌తో ఖమ్మం జిల్లా ముదిగొండలో రికవరీ చేసినట్లు ఎస్ఐ సీహెచ్. నరేశ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్ పోలీస్ సిబ్బందికి తెలిపారు.

IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENT CLAIMS TRIBUNALS-CUM- IV ADDL. DISTRICT JUDGE : RANGA REDDY COURT : AT LB NAGAR.
MV.O.P.No. 155 OF 2024.
Between:
Singam Laxmamma and others ...Petitioner
AND
Nannepanga Mounika and another ...Respondents
To
Pathakoti Ramakrishna, S/o. Pathakoti Bixam, Age: 34 Yrs., Occ: Business, R/o. H.No. 6-93, Ponugodu Village, Garidepally Mandal, Suryapet District, TS (Rider of the Motor Cycle Br No. TS 29 F 9236).
Please take notice that the above said petitioners filed the above O.P.No. 155/2024 against you and the **Nannepanga Mounika & TATA AIG General Insurance Co. Ltd.,** seeking compensation. The said case is stands posted on 17-10-2024 for your appearance therefore you are hereby required to be present before the Court of the Hon'ble Chairman Motor Accident Claims Tribunal-Cum-IV ADDL. District Judge, Ranga Reddy Court, At: LB Nagar, Hyderabad on 17-10-2024 at 10.30 a.m., either in person or through an Advocate, failing which the case will be decided Ex-Parte.
//BY ORDER OF THE COURT//
NOMULA SAIDULU, Advocate
Counsel for the Petitioners
Cell: 9642967148

అధికారులు సమన్వయంతో పనిచేయాలి : పద్మ

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 27 : సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని మేళ్లచెర్వు మండల ప్రత్యేకాధికారి పద్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, ఎంఈఓ వెంకట్‌రెడ్డి, ఏపీఓ శైలజ, ఏపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ వర్కర్ల కనీస వేతనం పెంచాలి : ఐఎఫ్‌టీయూ

అర్వపల్లి, సెప్టెంబర్ 27 : రాష్ట్రంలోని కేజీబీవీల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్ల కనీస వేతనాన్ని రూ.26వేలకు పెంచాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు అన్నారు. ఈనెల 30న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా, ర్యాలీకి అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

BUSINESS OFFER
★పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

ఇల్లు అమ్మబడును
సూర్యాపేట 60Ft రోడ్డులో BN విగ్రహం దగ్గర, 1100 గజాల తూర్పు, ఉత్తర, దక్షిణం రోడ్డు గల ఇల్లు అమ్మబడును, వివరాలకు సంప్ర॥ సెల్:9490637036.
NLG-

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు నచ్చిన సమాచారం కొరకు మరిన్నిసార్లు మార్చండి... మరిన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటనం ఇవ్వండి...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | కోదాడ : 9182777636 | తుంగతుర్తి : 9182777636
మిర్యాలగూడ : 9182777059

లక్ష్మణ్ బాపూజీ జీవితం రాష్ట్రం కోసమే అంకితం

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కొండ లక్ష్మణ్‌బాపూజీకి నివాళి కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తుంగతుర్తిలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ టౌన్ : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

సూర్యాపేట, సెప్టెంబర్ 27 : తెలంగాణ ప్రజల ఆకాంక్ష, స్వరాష్ట్రం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని అంకితం చేశారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు అనసూర్య, లత, పద్మారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జట్టు కొండ సత్యనారాయణ, చలమల్ల నర్సింహ, వసంత సత్యనారాయణ, తప్పెట్ల శ్రీరాములు, సముద్రాల రాంబాబు, గోగుల రమేశ్, గండూరి రమేశ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని శుక్రవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో, పద్మాశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం మార్కండేయ ఉన్నారు.

మఠంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, ఏపీఓ ఉమ, ఈసీ సందీప్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలకవీడు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జి.లక్ష్మి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ వీరయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యాకుబ్‌పాష బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ తేజవత్ రాజా, సీనియర్ అసిస్టెంట్లు రంగారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఏఈ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడటౌన్ : పట్టణంలో లక్ష్మణ్ బాపూజీకి బీఆర్ఎస్ కోదాడ పట్టణాధ్యక్షుడు షేక్ నయీమ్ ఇతర నాయకులతో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్, పిట్టల భాగ్యమ్మ, సుంకర అభిదర్‌నాయుడు, సంగిశెట్టి గోపాల్, కాసాని మల్లయ్య, చలిగంటి వెంకట్, గొర్రె రాజేశ్, వీరబాబు పాల్గొన్నారు.

కోదాడటౌన్ : పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్లెక్సీకి అన్ని పార్టీల నాయకులు, పద్మశాలి సేవా సంఘం సభ్యులతో కలిసి మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈదుల కృష్ణయ్య, కృష్ణయ్య, గోలి నాగరాజు, కొంగర నరసింహారావు, ఉపాధ్యక్షుడు నక్క చంద్రం, పిండిప్రోలు శ్రీనివాస్, సిట్టిప్రోల్ గిరిప్రసాద్, శ్రీను, సైదులు, వేణు, గొర్రె రాజేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిలుకూరు : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వీవీ రాంచదర్‌రావు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ పాండురంగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

నడిగూడెం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్ విజయనాయక్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ జాన్‌పాష, కె. శ్రీధర్, కళాశాల పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : పట్టణంలోని జ్యోతిరావు పూలె విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లై, జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, తప్పెట్ల శ్రీరాములు, నగేశ్, పెండెం కృష్ణ పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి.శ్రీనివాస్ నివాళులర్పించారు. కౌన్సిలర్లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీను, తాహేర్, వెంపటి సురేశ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మండల నాయకులతో కలిసి నివాళులర్పించారు.

తిరుమలగిరి : మున్సిపల్ కార్యాలయంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ నివాళులర్పించారు. కమిషనర్ బుచ్చిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పవన్‌కుమార్, నరసింహరాజు, శిల్పిక, ఉపేందర్, నగేశ్ నివాళులర్పించారు.

పర్యాటక రంగంతోనే అభివృద్ధి

- **కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

సూర్యాపేట, సెప్టెంబర్ 27 : పర్యాటక రంగంతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని, విద్యార్థులు పర్యాటక రంగంపై పూర్తి అవగాహనతో ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాంస్కృతిక, ఫొటో ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. పర్యాటకం- శాంతిపై నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో డీపీఓ అశోక్‌కుమార్, ఏ.రమేశ్‌కుమార్, డీఐఈఓ భానునాయక్, రామ్‌సుదీర్, రెహనా బేగం, మల్లేశం, ఉమారాణి పాల్గొన్నారు.

రైతులందరికీ రుణాలివ్వాలి : కలెక్టర్

సూర్యాపేట, సెప్టెంబర్ 27 : బ్యాంకర్లు రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని కలెక్టర్ తేజస్ నందలాల్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ ఆర్ఎస్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. డీసీసీ కన్వీనర్ ఎల్ డీఎం బాపూజి, ఆర్‌బీఐ ఏజీఎం గౌతమి, నాబార్డ్ జీఎం సత్యనారాయణ, డీఆర్డీఓ అప్పారావు, సీపీఓ కిషన్, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, డీసీఓ పద్మ, సీతారం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్ టీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : జుట్టుకొండ

సమావేశంలో పాల్గొన్న రైతులు

గరిడేపల్లి, సెప్టెంబర్ 27 : ఎల్‌టీ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెం పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీఈఓ నిడిగొండ కనకయ్య, డైరెక్టర్లు చనగాని సాంబయ్య, కడప రజిత, బొల్లెపల్లి రామనాథం, పోటు నాగేశ్వర్‌రావు, మంగళగిరి కృష్ణ, మాజీ ఎంపీటీసీ షేక్ చాంద్‌మియా, మున్నీసాబేగం, రైతులు, సురేశ్, సోమయ్య, అంజయ్య ఉన్నారు.

ఖాళీ స్థలం విక్రయానికి పరిశీలన

హుజూర్‌నగర్‌లో తాసీల్దార్ కార్యాలయంలో ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న కోర్టు అధికారులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 27 : పట్టణ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు సివిల్ కేసులో బాధితుడికి చెల్లించాల్సిన పరిహారం ప్రభుత్వం చెల్లించలేదు. దీంతో పైకం వసూలు నిమిత్తం హుజూర్‌నగర్ పట్టణ తాసీల్దార్ కార్యాలయ ఆవరణలోని 100 గజాల ఖాళీ స్థలాన్ని బహిరంగ వేలంలో కోర్టు ద్వారా విక్రయించడానికి గాను శుక్రవారం స్థానిక న్యాయస్థానం ఫీల్డ్ అసిస్టెంట్ బానోత్ అచ్చాలు ఆ స్థలాన్ని పరిశీలించి కొలతలను సేకరించి హద్దులను నిర్ణయించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : దోసపాటి

నోట్‌బుక్స్ పంపిణీ లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్

చివ్వెంల, సెప్టెంబర్ 27 : విద్యార్థులు క్రమ శిక్షణతో చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మాజీ ఎమ్మెల్యే, లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. మండల పరిధిలోని బండమీది చందుపట్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ నూకల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు. లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్ రావు, హెచ్ఎం శ్రీనివాస్, నవీన్, రవీందర్‌రెడ్డి, చినవెంకన్న పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్ పేరిట ప్రజలను భయపెట్టొద్దు: సీపీఐ

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 27 : ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను భయపెట్టొద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. స్థానిక ధర్మభిక్షం భవన్‌లో బాధిత కుటుంబాలతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, 22వ వార్డు కమిటీ కార్యదర్శి పెండ్ర కృష్ణ, వాడపల్లి వెంకన్న, పెండ్ర నవీన్, రవి, గూడెలి వెంకన్న ఉన్నారు.

కేజీ బాలకృష్ణన్ కమిషన్‌కు నివేదికలు సమర్పించాలి : దుర్గం ప్రభాకర్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 27 : దళిత క్రైస్తవులకు ప్రత్యేక హోదాకై సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కేజి బాలకృష్ణన్ కమీషన్‌కు అన్ని ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నివేదికలు సమర్పించాలని క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, సిహెచ్.సాల్మన్‌రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని రిచ్ ఇండియా చర్జిలో శుక్రవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ, పట్టణ పాస్టర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మిట్టగడుపుల హజార్య, రాజాబాబు, బొల్లు జాన్‌పాల్, స్పర్జన్ రాజు తదితరులు ఉన్నారు.

కుల గణన చేపట్టాలి : సీపీఐ

మోతె, సెప్టెంబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టి రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, ఉపేంద్రాచారి, వెంకట్‌రెడ్డి, బ్రహ్మచారి, భాగ్యమ్మ, భరత్, నగేశ్, కేశవరెడ్డి, వీరయ్య, కుశలవరెడ్డి, వీరయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో చెస్ పోటీలు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 27 : పట్టణంలోని పద్మశాలిభవన్‌లో ఈనెల 29వ తేదీన అండర్ -15 బాలబాలికలకు చదరంగ పోటీలను నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్దిరెడ్డి గణేశ్, పారుపల్లి చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు చెస్ బోర్డు, కాయిన్స్‌తో వచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 95029 21201, 99127 81347 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇల్లు అద్దెకిస్తే ఆక్రమించుకున్నారు!

నూతనకల్, సెప్టెంబర్ 27 : ఇల్లు అద్దెకిస్తే ఇంటిని ఆక్రమించుకున్నాడని ఓ వ్యక్తి ఆరోపించాడు. మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాస భర్తయ్య కుమారుల్లో మల్లిక్ యాదవ్ హైదరాబాద్‌లో నివాసం ఉంటుండగా, రాకేష్ యాదవ్ ఆస్ట్రేలియాలో ఉంటున్నాడు. బిక్కుమళ్ల గ్రామానికి చెందిన కారింగుల దావిద్ 3 సంవత్సరాల క్రితం అత్తగారు గ్రామామైన మిర్యాలకు వచ్చాడు. గ్రామంలోని మల్లిక్ యాదవ్ ఇంటిని అద్దెకు తీసుకుని భార్య నందినితో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో మల్లిక్ యాదవ్ మంచి తనాన్ని ఆసరాగా చేసుకుని సూర్యాపేటలో ఆయన ప్లాట్‌ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అంతేకాకుండా ఇంటిని కూడా నకిలీ ధ్రువ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్ఐ మహేంద్రనాథ్ సిబ్బందితో గ్రామానికి చేరుకుని దావిద్‌ను ఇల్లు ఖాళీ చేయిస్తామని హామీ ఇచ్చారు.

ఎక్సైజ్ దాడులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 27 : నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం కొత్త తండాకు చెందిన బాణోతు లక్ష్మా వద్ద నుంచి 7 లీటర్ల సారా, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పాలకవీడు మండలం కల్మెట్ తండాకు చెందిన రూపావత్ బద్మా తరలిస్తున్న 8లీటర్ల సారా పట్టుకొని, బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెన్నెల, సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవి కుమార్, బాలు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : నరేశ్

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 27 : మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేవీకే కేంద్ర ఇన్‌చార్జి నరేశ్ అన్నారు. మండల పరిధిలోని ఇమాంపేటలో కేవీకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సుగంధి, మాజీ ఎంపీటీసీ కిరణ్, కార్యదర్శి జ్యోత్స్న పాల్గొన్నారు.

ఉచితంగా రేబిస్ నిరోధక టీకాలు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 27 : జిల్లా కేంద్రంలోని పశువుల ఆస్పత్రిలో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాళ్లగడ్డలోని పశువ